


సాగర్ రిజర్వాయర్‌కు స్వల్ప ఇన్ ఫ్లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 07 జనవరి, 2025 | పేజీలు : 5

# జిఓ విడుదల చేసే వరకూ పోరాటం

### ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి

### కలెక్టరేట్ ముందు సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల ధర్నా

**ప్రజాపక్షం /నల్లగొండ ప్రతినిధి :** సివిల్ సప్లై హమాలి కార్మికుల పెరిగిన హమాలి రేట్ల జీఓ విడుదల చేసే దాకా పోరాటమాపే ప్రసక్తి లేదని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. నేడు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో పాల్గొన్న దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమాలి రేట్ల పెరుగుదల విషయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారని ఆరోపించారు అక్టోబర్ లో అగ్రిమెంట్ జరిగినప్పటికీ జీవ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెరగడం లేదని అయినప్పటికీ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఇస్తానన్న రేట్ల ప్రకారమే చేస్తామని అంగీకరించామని అన్నారు. ఒప్పుకున్న రేట్ల జీవో కూడా విడుదల చేయకుండా ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ప్రశ్నించారు. 26 రూపాయల నుంచి 29 రూపాయలకు పెరిగిన హమాలి రేట్లు వెంటనే అమలు చేయాలని సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న ఏరియర్స్ బకాయిలు మొత్తం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమస్యకు పరిష్కారం ఆలోచించకుండా బెదిరింపులకు పాల్పడుతూ పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని పనులు చేయించాలని చూడడం విచారకరమని అన్నారు. హమాలీ కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని సొంత గోదాంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. కార్మికులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ధర్నా చేశారు అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు శ్రీనివాస్,భద్రయ్య,ఆంజనేయులు, నాగరాజు,వెంకటయ్య, లింగయ్య, లింగస్వామి ,జానయ్య, మహేష్, నాగయ్య, కృష్ణయ్య,పూల శ్రీను, రఘు ,చంటి,ధర్మ సత్యం, లక్ష్మయ్య, అశోక్, అంజి,లింగం పాల్గొన్నారు.




### పెరిగిన హమాలీ రేట్ల జీవోను ప్రభుత్వం విడుదల చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సివిల్ సప్లయి హమాలీల కూలీ రేట్లు పెరిగినట్లు జీవోను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పెరిగిన హమాలీల కూలీరేట్ల జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించిన జీవోను ప్రభుత్వం, పౌర సరఫరాల శాఖ చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. ప్రభుత్వం జీవోను విడుదల చేయకపోవడంతో హమాలీ కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని చెప్పారు. ఇప్పటికైన ప్రభుత్వం జీవోను విడుదల చేయకపోతే సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు శ్యాముసుందర్, ఎల్లయ్య, పోలంపల్లి కొండలు, గౌరీ నాయుడు, జక్కుల మల్లయ్య, సైదా, శ్రీనివాస్, మీరా, లక్ష్మణ్, గోవింద్ పాల్గొన్నారు.




# 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు

**ప్రజాపక్షం /నల్లగొండ :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా సోమవారం తుది ఓటరు జాబితాను ప్రచురించిప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా నమో దు చేయాలని జిల్లా ఓటరు జాబితా పరిశీలిత్రాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి అన్నారు. సోమవారం అమె జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలో ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితా లో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబి తా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయా లు, ఆర్డిఓ కార్యాలయాలు, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్ల వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవచ్చని ఆమె తెలిపారు. ఒకవేళ ఓటరు జాబితాలో ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటరు జాబితాలో జెండర్ రేషియో, ఈపి రేషియోలను రాష్ట్ర సరాసరితో సరిపోల్చి చూశారు. కాగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి మొత్తం 15 లక్షల 6236 మంది ఓటర్లు ఉండగా, అందులో 7 లక్షల 42,559 మంది పురుష ఓటర్లు, 7 లక్ష ల 63,550 మంది మహిళా ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు .అలాగే 543 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, అందులో 518 మంది పురుష ఓటర్లు,25 మంది మహిళ సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ఓటరు జాబితా పరిశీలకురాలుకి వివరించారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి కలెక్టర్ కార్యాలయం వద్ద పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,నల్లగొండ, సూర్యాపేట జిల్లాల ఓటరు నమోదు అధికారులు ఆర్డీవోలు, తదితరులు హాజరయ్యారు.





## అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన ఆహారం

### రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనితారామచంద్రన్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, శిశువులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ అన్నారు. సోమవారం పట్టణంలోని విద్యానగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. రాష్ట్రంలో 35వేల అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, ఆరేండ్లలోపు శిశువులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని అంగన్‌వాడి కేంద్రాలను ప్రీ స్కూళ్లుగా మార్చడం జరిగిందన్నారు. కాగా అంగన్‌వాడీ కేంద్రంలో ఉన్న ఆహారాన్ని పరిశీలించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, పీడీ కృష్ణవేణి, సీడీపీవో మమత, తహసీల్దార్ హరిబాబు, ఆర్‌ఐ రామకృష్ణ ఉన్నారు.

## ప్రజల్లో స్పందన ఉన్న కోర్సులలో శిక్షణ: కలెక్టర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని మహిళా ప్రాంగణాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించి కేంద్రం పనితీరును, పూర్తి వివరాలను సేకరించడం జరిగింది. కేంద్రం యొక్క నిర్వహణ పట్ల పూర్తి సంతృప్తిని వ్యక్తం చేస్తూ మరింత సద్వినియోగపరచుకోవడం కోసం కేంద్రంలో కోర్సుల నిర్వహణ ప్రజల్లో స్పందన ఉన్న కోర్సులలో శిక్షణ ద్వారా ప్రజల జీవనోపాదుల్లో అవకాశాలను మెరుగుపరచలన్నారు. ప్రాంగణాన్ని సందర్శించి నర్సింగ్ కళాశాల, స్టడీ సెంటర్,వృత్తి నైపుణ్యం కోర్సుల నిర్వహణ భవిష్యత్తులో ప్రజల్లో డిమాండు ఉన్నటువంటి కోర్సుల పట్ల దృష్టి సారించాలని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి,డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి,జిల్లా మేనేజర్ అనిత,జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది నాగిరెడ్డి పాల్గొన్నారు.





## బషీర్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/కోదాడ:** మార్కెట్ కమిటి వైస్ చైర్మన్‌గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్‌ను కోదాడ పండ్ల వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఎంఎల్‌ఎ క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బషీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇచ్చిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్‌ఎ పద్మావతిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తనవంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా బషీర్‌ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తులు షమి, బాబా ఇస్మాయిల్, సుభాని, సలీం, రవి, సలీమా, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిసి ఉద్యోగుల మహాసభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** 8న హైద్రాబాద్ విశ్వేశ్వరయ్య భవనంలో నిర్వహించే విద్యుత్ బీసీ ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడెపాక కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్నగౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్‌లు అన్నా రు. సోమవారం వారు స్థానికంగా మాట్లాడుతూ ఈ మహాసభలో ఉద్యోగుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, ఎంపి ఈటల రాజేందర్ హాజరవున్నందున అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఇరుముడి కట్టుకుని బయలుదేరిన బస్వాపురం అయ్యప్ప స్వాములు

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** మండలంలోని బస్వాపురం పురంలో మోహన్ గురు స్వామి, కృష్ణ గురు స్వామి శిష్య బృందం, సన్నీ దానం గురు స్వామి కస్తూరి శ్రీశైలం ముదిరాజ్ గురు స్వామి ఆధ్వర్యములో 40 రోజులు మండల దీక్ష చేపట్టి హనుమాన్ గుడి వద్ద ఇడి ముడి కట్టుకొని భారీ జనసంద్రోహముతో బయలుదేరి దుర్గమ్మ గుడి వద్ద అన్న దాన దాత మాటూరి కృష్ణ కుమారుడు మాటూరి సాయి సహకారముతో అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమములో మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి సాగానంపడం జరిగినది. ఈ కార్యక్రమములో గురు స్వాములు ఉడుత సత్యనారాయణ, దుర్గతి శ్రీను, ఏనబోయిన బలరాం, దుసరి భాస్కర్, ఉడుత రాజు,పూస బాలరాజు, ఉడుత భార్గవ్, కస్తూరి నరేష్ పాల్గొన్నారు.



## పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలి




**ప్రజాపక్షం/కోదాడ:** మెప్మా విభాగంలో పనిచేస్తున్న మహిళలు పట్టణంలో అడుగు అడుగునా ఉండే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, బాల్య వివాహాలు, పిల్లల్ని పనిలో పెట్టుకోవడం, వరకట్న వేధింపులు, గృహహింస వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పేదలకు న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ నాయకులు ఎస్ఆర్‌కె మూర్తి, కమిషనర్ రమాదేవి, న్యాయవాదులు నర్సింహారావు, అక్కిరాజు యశ్వంత్, అబ్దుల్ రహీం, ఉయ్యాల నర్సయ్య, చలం, బండారు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల సాధనకు ఎస్‌టియు




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఉపాధ్యాయుల సమస్యల సాధనకై టి.ఎస్.ఎస్.టి.యూ అవిశ్రాంతంగా పోరాడుతుందని హుజూర్‌నగర్ మండల విద్యాధికారి సైదానాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపు హైస్కూల్లో మండల నోడల్ ఆఫీసర్ బి.శ్రీనివాస్‌రెడ్డి తో కలిసి టి.ఎస్.ఎస్.టి. యూ 2025 వ సంవత్సరం నూతన క్యాలెండర్,డైరీలను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఎస్‌టియూ చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎస్‌టియూ మండల అధ్యక్ష,కార్యదర్శులు అత్తి వెంకటేశ్వర్లు,షేక్.మాభాషలు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలు,సిపిఎస్ రద్దు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియూ రాష్ట్ర నాయకులు కె.వి సత్యనారాయణ,ఆర్. శ్రీనివాసరావు,జిల్లా, మండల నాయకులు పాలూరి అంజయ్య,మైసయ్య, పుతిలీభేగం,అనూష, బిల్లా రామనాధం,శ్రీనివాస్‌కుమార్,జయరామ్,కళింగ రెడ్డి,కె.వెంకటేశ్వరరావు, దేవిశెట్టి రవి పాల్గొన్నారు.

## వైభోపేతంగా శ్రీ పుష్పయాగం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్‌లో వేంచేసిన శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలల్లో భాగంగా సోమవారం శ్రీపుష్ప యాగం వైభోపేతంగా జరిగింది. ప్రాతఃకాలంలోశ్రీవిష్ణు సహస్రం,గోదా,రామానుజ అష్టోత్తరాలుచేసి తిరుప్పావైని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారిని,గోదాదేవిని,సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామి వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అధిష్టింపజేశారు. 19వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు దంపతులు వార్షికంగా శ్రీపుష్ప యాగాన్ని జరపడం ఆనవాయితీగా వస్తుంది. మహిళలు వివిధ రకాల పూలతో దేవాలయం చుట్టూ మమ్మారు పల్లకితో ప్రదక్షిణ గావించారు. శ్రీలక్ష్మీ సహస్రనామాలతో శ్రీపుష్పయాగం కన్నుల పండువగా జరిగింది. అర్చకులు శ్రీస్వామివారి శేషవస్త్రాన్ని,ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి,అర్చకులు నరసింహాచార్యులు,మురళీకృష్ణమాచార్యులు,భాస్కరాచార్యులు,నరసింహా చార్యులు, జగన్నాధ చార్యులు, పొనుగపాటి లక్ష్మీ,అశోక్,విజయలక్ష్మీ,గుండా రమేష్,నందయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షులు కనక బోయిన నాగరాజు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగరాజు విలేకరులతో మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో వికలాంగులకు రిజర్వేషన్ కల్పిస్తామన్న అంశాన్ని అమలు చేయాలని చత్తీస్గడ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో రిజర్వేషన్ కల్పిస్తాం అన్న హామీని తెలంగాణ రాష్ట్రంలో కూడా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించాలని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల నిలబెట్టుకోవాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇస్తే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12,000 మంది వికలాంగులకు రాజకీయ సాధికారత కల్పించి దేశంలోనే చరిత్రకంగా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని వెంటనే చట్ట సవరణ చేసి స్థానిక సంస్థల్లో అన్ని గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్లు చైర్మన్ మేయర్ కార్పొరేటర్లకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## శోభాయాత్రను వైభవంగా నిర్వహించాలి : మంత్రి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ధనుర్మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఏడాది హుజూర్‌నగర్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించే శోభాయాత్రను ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర భారీనీటిపారుదల,ఆహార,పౌరసరఫరాల శాఖా మంత్రివర్యులు నలమాద ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామివారి శేషవస్త్రాలతో మంత్రిని సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈనెల 8వ తేదీన కన్నుల పండువగా జరిగే శోభాయాత్రకు రావాలని మంత్రిని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు నరసింహాచార్యులు,ముడుంబై దామోదరాచార్యులు,వెంకట నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేయడంలో దిట్ట



**ప్రజాపక్షం/అనంతగిరి :** ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు అవలంభిస్తుందని బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు గుగులోతు శ్రీనివాస్, యండి అప్జల్, పి.వీరయ్య, ఐతనబొయిన వెంకటేశ్వర్లు, భూక్య బోస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు సోమవా రం మున్సిపల్ కమిషనర్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ కార్మికుల ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి, పురపాలక సంఘంలో గత చాల సంవత్సరాలుగా చాలి, చాలని వేతనాలతో పనిస్తున్నామని, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్బరమైన జీవితం గడుపుతున్నామని అన్నా రు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో కొమ్ము నాగేశ్వరరావు, కుడుముల గోపి, నాగరాజు, సురేష్, ధనమ్మ, లింగమ్మ, నాగమణి, కమలమ్మ, సుంకర నాగరాజు, దాసు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గజ్జపూజ మహోత్సవం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని 25వ వార్డు కృష్ణకాలనీలో కోలాటం మాస్టర్ దైద నాగరాజు ఆధ్వర్యంలో కాలనీకి చెందిన 50 మంది మహిళలు గత రెండు నెలలుగా కోలాటం శిక్షణ పొందుతూ సోమవారం కాలనీలో గజ్జ పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, గుడిపాటి నవీన్‌లు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, నాగార్జున, రవి, మత్తునాయక్, బెజ్జం సాయి, నంద్యాల కృపాకర్ రెడ్డి, మల్లారెడ్డి, లావణ్య, అంజలి, పద్మ, హరిత, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలీ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/చిట్యాల: నల్లగొండ జిల్లా చిట్యాల మున్సి పాలిటి కేంద్రంలోని భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల క్యాలెండ ర్‌ను ఆవిష్కరణ జరిగింది. సోమవారం స్థానిక శివాల యంలో జరిగిన కార్యక్రమంలో పద్మశాలీ ప్రముఖులు హాజరుకాగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు జెల్ల మనో హార్, గంజి వెంకటేశం, కోశాధికారి కుకుడాల గోవ ర్ధన్, నాయకులు మిర్యాల ప్రకాష్, చేపూరి శ్రీనివాస్, కస్తూరి కృష్ణమోహన్, పెద్ది దేవేందర్, గంజి కృష్ణయ్య, గంజి యాదగిరి, కోట దయాకర్, తడక మురళి, సంగి శెట్టి మనోహార్, గుర్రం భిక్షపతి హాజరయ్యారు.

## అర్హులకు వెంటనే డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించాలి



ప్రజాపక్షం/చిట్యాల: అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట నగేష్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం రోజున ఈ విషయంపై స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ చిట్యాల పట్టణం, మండలంలోని వట్టిమర్తి, గుండ్రాంపల్లి గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న ఇండ్లను వెంటనే నివాసయోగ్యంగా మార్చి ఇండ్లు లేని వారికి గూడు కల్పించాలన్నారు. వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో నాయకులు బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య, మాదరబోయిన వెంకన్న, పంది నరేష్, కోనేటి రాములు, గోకుల వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## రుణమాఫీ పూర్తి చేయాలి

ప్రజాపక్షం/గుండాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు రుణమాఫీ పథ కంలో భాగంగా 2లక్షల పై బడిన వారికి నేటికి రుణ మాఫీ కాలేదని, ప్రభుత్వం గతంలో చెప్పిన విధంగా బ్యాంక్‌లో వడ్డీ చెల్లిస్తే 2లక్షల పై బడిన వారికి రుణ మాఫీ చేస్తామనడంతో రైతులు వడ్డీ చెల్లించారని కానీ నేటికి రుణమాఫీ కాలేదని తక్షణమే ఇట్టి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆలేరు ఎంఎల్‌ఎ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు ఇట్టబోయిన మల్లయ్య ఆధ్వ ర్యంలో రైతులు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్ర మంలో రైతులు రామచంద్రు, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ముత్యాయ్య తదితరులు ఉన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆలేరు ఎంఎల్‌ఎ, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య నూతన సంవత్సర 2025 క్యాలెండర్‌ను కార్యకర్త ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.



# అండర్‌పాసులు వెంటనే నిర్మించాలి



ప్రజాపక్షం/భువనగిరి: యుద్ధ ప్రాతిపదికన అండ ర్పాసులు వెంటనే నిర్మించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మహిళా సమాఖ్య జిల్లా అధ్య క్షులు సోమన సబిత అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రజావాణిలో అదనపు కలె క్టర్ గంగాధర్ కి అండర్‌పాస్‌లు నిర్మించాలని సిపిఐ ప్రతినిధి బృందం మెమోరాండం అందజేశారు. భువ నగిరి మండల పరిధిలోగల అనంతరం రామకృష్ణా పురం, భువనగిరి పట్టణంలోని సింగన్నగూడెం వెళ్ళు గ్రామాలకు జాతీయ రహదారి నిర్మాణం చేసినప్పటి నుండి అండర్పాస్ సరైన దారులు లేకపోవడం వలన ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతున్నది. రోడ్డు దాటడానికి వాహనాలు అటువైపు ఇటువైపు వెళ్లడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు పైన తెలిపిన గ్రామాల ప్రజలు ఇట్టి సమస్యను పరిష్కరిం చాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళుటకు పలుమార్లు ప్రజలు ఆందోళనలు నిర్వహించారు. అయినప్పటి కిని కేంద్ర రాష్ట్ర మరియు సంబంధిత అధికారులు స్పందించడం లేదు మా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరుపున అనేకసార్లు ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము వెంటనే ఈ జాతీ య రహదారి పైన గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అండర్ పాసులు నిర్మించాలని కోరుచు న్నాము. స్థానిక పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు కూడా మెమోరాండం ద్వారా తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, పట్టణ కౌన్సిల్ సభ్యులు షర్ఫుద్దీన్, చొప్పరి సత్తయ్య, ఏఐఎ స్‌ఎఫ్ నాయకులు డి.సుమన్ పాల్గొన్నారు.

## రమణీయం రుక్మిణి సమేత పాండురంగ స్వామి కళ్యాణం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: పట్టణ కేంద్రం లోని శ్రీ పాండురంగ స్వామి భజన మండలి బ్రహ్మో త్సవాలలో భాగంగా సోమవారం శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామివారాల కళ్యాణం అందంగా పూల అలంకరణతో రూపుదిద్దుకోబడిన కళ్యాణ మం డపంలో రమనీయంగా కనుల పండువగ అత్యంత శోభాయమానంగా శాస్త్రోయంగా వేదమంత్రోచ్చారణ లతో వేద పండితులు నిర్వహించారు. మూడు రోజు లపాటు జరిగిన ఈ స్వర్ణోత్సవాలలో మొదటి రెండు రోజులు భక్తి భజన సంకీర్తన పోటీలలో నిర్వహిం చారు. సాయంత్రం కార్యక్రమంలో భాగంగా పద్మశ్రీ డాక్టర్ గరికిపాటి నరసింహారావు గారి ప్రవచనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష ఆహ్వానితు లుగా మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీని వాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడక వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుం జయ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మర్రి నరసిం హారెడ్డి,పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ టై, డే అసోసియేషన్ అధ్యక్షులు భారత లవకుమార్ పాల్గొన్నారు.

## యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా కోటగిరి



ప్రజాపక్షం/కోదాడ: తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లా యిస్ యూనియన్ (టిఎస్ యుఇఇయు) రాష్ట్ర నాల్గవ మహాసభలు సిద్దిపేట జిల్లాలో జనవరి 4,5 తేదీలలో రెండు రోజుల పాటు విజయవంతంగా జరిగినట్లు, ఈ మహాసభలో సూర్యా పేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన కోటగిరి వెంకటనారాయణ ను తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు సోమవారం విలేకరులకు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ రంగంలో ఉద్యోగ నియమకాలు జరగకపోగా ఉన్న ఉద్యోగులపై పనిభారం పెంచి ఒత్తిడికి గురి చేస్తున్నారని, గత ప్రభుత్వం 20వేల మందిని రెగ్యూలర్ చేస్తామని చెప్పి ఆర్టిజెన్సుగా నామకరణం చేసి తక్కువ వేతనాలు ఇచ్చి ఎక్కువ పని చేయించుకుంటున్నారని అన్నారు. విద్యుత్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధా నాన్ని పునరుద్ధరించి ఈపిఎఫ్ అందించాలని, ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పాత పెన్షన్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేయల న్నారు. ఈ మహాసభలో నన్ను ఎంపిక చేసిన యునై టెడ్ ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ



ప్రజాపక్షం/చిట్యాల(నకిరేకల్): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులు వేముల వీరేశం స్వగృహంలో సోమవారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గురుస్వామి జ్యోతి శాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీమాన్ శ్రీ సి వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో వేద మంత్రాలతో పడి పూజ కార్యక్రమం వీనుల విందుగా కొనసాగింది. వీరేశం ఆయన సతీమణి పుష్ప, కుమారుడితో కలిసి అయ్యప్ప స్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. స్వామికి రకరకాల పూలతో పుష్పాభి షేకం గావించారు. పడి సన్నిధానాలు, గురుస్వా ములు, రుత్విజుల వేద మంత్రోచ్ఛరణలు, శరణుఘో షతో పరిసరాలు మారుమోగిపోయాయి. అయ్యప్ప దీక్ష చాలా గొప్పదని, కుల, మత, ప్రాంత, వర్ణ, వర్గా లకు అతీతంగా ప్రతిఒక్కరూ మాలధారణ చేస్తారని, వీరిలో అయ్యప్ప కొలువై ఉంటాడని ఈ సందర్భంగా వీరేశం అన్నారు. మనసు అదుపులో ఉంటే మన దృష్టి చెడువైపు వెల్లదని వీరేశం అన్నారు. ఈ కార్యక్ర మంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, సినీ నటులు ప్రభాకర్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



ప్రజాపక్షం/యాదాద్రి : ప్రజావాణి దరఖాస్తు లను సత్వరమే పరిష్క రించాలి రెవిన్యూ అద నపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మం దిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతా ల ప్రజల నుండి వచ్చిన 48 అర్జీలను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 3, మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు ఎక్సైజ్, పరిశ్రమ లు ఒక్కొకటి చొప్పున వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'లక్ష డప్పులు వేయి గొంతుల' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/ రామన్నపేట: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్యమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్లపల్లి మల్లయ్య మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజ ర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేశామని సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 7న నిర్వహించే లక్ష డప్పులు, వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడా నికి మండలంలోని ప్రతి మాదిగ ఇప్పటినుంచే సిద్ధం కావాల న్నారు. ఈనెల 11న ఎమ్మార్పీఎస్, మాదిగ కళామండలి నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నల్ల స్వామి, మాజీ సర్పంచ్ గట్టు యాదయ్య, కందాల రేవంత్, మారయ్య, సతీష్, బొడ్డు రాములు, చిన్నలచ్చి సైదులు, నల్ల రమేష్, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## 12న జిట్టా బాలక్రిష్ణా రెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ

ప్రజాపక్షం/భువనగిరిరూరల్: భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఈ నెల 12న భువనగిరి పట్టణంలో తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు, భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి కాంస్య విగ్రహ సంబంధించి పోస్టర్‌ను ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా జిట్టాన్న విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు చీలుగురి సత్తి రెడ్డి, రత్నపురం శ్రీనివాస్, శీలం క్రాంతి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించ లని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, దండెబోయిన నవీన్, దర్గాయి గణేష్, నర్సింహా, బరిగె శంకర్, అర్జున్ రెడ్డి, సతీష్, నీల భాను, రాజు యాదవ్, మందడి రాజు, చేగూరి వంశి, వేమన్ రెడ్డి, యాస సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ చెన్నకేశవ ఆలయానికి వెండి యజ్ఞోపవేతం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి తహసీల్దార్ లాల్ బహదూర్ వెండి యజ్ఞోపవేతాన్ని పూజారి గోవర్ధనచార్యులు ఆలయ ఛైర్మన్ లవణం ఉపేందర్ లకు అందచేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, కొంపెల్లి సురేష్, గంజి నరేష్, శీల నాగభూషణం, సిద్ధం లింగయ్య, కరుణాకర్, రాజశేఖర్, యాట విష్ణు, కనుగంటి మునేశ్వర్, బైరగోని రమేష్, పిండం భాస్కర్, లవణం శ్రీధర్, కవిత, ఉమారాణి, ప్రియ, రాధిక పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు



**ప్రజాపక్షం/దేవరకొండ;** డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుండి నీటిని తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించిన సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో నల్గొండ ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎంఎల్‌ఎ బాలునాయక్‌లు పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. వారితో పాటు చందంపేట మాజీ ఎంపిపి ఏడ్పుల గోవింద్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి గుడి నిర్మాణ అధ్యక్షుడిగా డాక్టర్ వెంకట్

**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్:** నల్లగొండ జిల్లా కేంద్రంలోని పెద్దబండ గొల్లగూడ 20 వ వార్డు లో నూతనంగా శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి గుడి నిర్మాణం కొరకు కమిటీ నీ గొల్లగూడ,పెద్ద బండ పరిసర ప్రాంత ముదిరాజ్ సంఘ సభ్యులు నూతన అధ్యక్షులుగా డాక్టర్ బోళ్ళ.వెంకట్ ముదిరాజ్ ను ఆదివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా గంగరబోయిన నరసింహా ముదిరాజు, ప్రధాన కార్యదర్శి బోళ్ళ నరేష్ ,కోశాధికారి మర్రి భరత్ , గౌరవ సలహా దారులుగా కట్ల యాదయ్య, బోళ్ళ రమేష్, బోళ్ళరాము ,బోళ్ళ వెంకటేశ్వర్లు .వెంకన్న, శీను, సహాయ కార్యదర్శిగా ఆకిటి శివ ,కార్యదర్శులుగా తవిటి శంకర్ ,బోళ్ళ అంజి , మేడిశెట్టి నరేష్ లను ఏనుకున్నారు.



## దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించని ప్రభుత్వం




**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి దేవాలయాల అభివృద్ధికి రూపాయి కేటాయించకపోగా దేవాలయాల సొమ్ము దర్జాగా తింటుందని బీజేపీ పట్టణ బిజెపి అధ్యక్షులు కర్రే ప్రవీణ్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షులు కర్రే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మొన్నటికి మొన్న సీఎం మీటింగ్ కోసం వేములవాడ నుండి రెండు కోట్ల రూపాయలు వసూలు చేసి సీఎం భోజనం ఖర్చులు పెట్టారన్నారు. ఇప్పుడు తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానంలో లైసెన్ ఆఫీసర్గా ఒక ఔట్సోర్సింగ్ వ్యక్తిని నియమించి అతనికి నెలకు లక్ష రూపాయల జీతం దేవస్థానం నుండి కట్టాలని జీవో రిలీజ్ చేశారని ఆరోపించారు. ఎండోమెంట్ కమిషనర్ దేవస్థానం ఈవోకి ఆ యొక్క జీవో కాపీని పంపించరాన్నరు. గతంలో ఈ లైసెన్ ఆఫీసర్ కి రాష్ట్ర ప్రభుత్వం నుండి జీతభత్యాలు చెల్లించేది కానీ ఇప్పుడు వచ్చేటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయం నుండి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెల్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శీను, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్ర మౌళి, ఉపాధ్యక్షులు బంధరపు మల్లేష్ గౌడ్, పట్టణ ఓబిసి అధ్యక్షులు మందోజి నరేష్, నాయకులు బెలిదే అశోక్, లెంకలపల్లి శ్రీనివాస్, మిట్ట వీరేష్, వాల్మీకి అజయ్ ఆలేటి కర్ణ, సుధగాని శివ, వంగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు కార్యకర్తలందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పిఏ పల్లి మండల పరిధిలోని అంగడిపెట ఎక్స్ రోడ్డులో గల మణికంఠ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు ఏర్పాటు చేసిన ఉమ్మడి పిఏ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైనగ్రామాల సమస్యలపై సమీక్షించారు.సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో పాటు పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ చైర్మన్ మాధవరెడ్డి,పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,మండల అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అదేపూ సతీష్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏడుకొండలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్లగుట్టకు రోడ్డు నిర్మాణ పనులు

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** ఈ నెల 10 న వైకుంఠ ఏకాదశి ని పునస్కరించుకుని జరుగనున్నశ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం కార్యక్రమం కు విచ్చేసే భక్తులకు ఇబ్బందులు ఏర్పడకుండా రోడ్డు మార్గం ను మారమ్మతులు చేపట్టారు. మండలంలోని మాంద్ర,కక్కిరేణి శివార్లలో గల నార్ల గుట్ట మీద స్వయంభువుగా కొలువు దీరిన శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ప్రతి ఏడాది వైకుంఠ ఏకాదశి రోజున స్వామి వారి కి అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో కళ్యాణమహోత్సవం నిర్వహిస్తుండడంతో, ఈ కార్యక్రమంకు విచ్చేసే భక్తులకు ఇబ్బంది లేకుండా రోడ్డును జెసిపితో చదును చేయించారు. మిగిలిపోయిన రోడ్డు పనులను క్రీ శే మల్లె బోయిన అయ్యన్న సతీమణి చంద్రమ్మ కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి చేస్తున్నారు. రమేష్ మల్లె బోయిన మత్స్యగిరి దొండ లింగస్వామి కుమ్మరి కుంట్ల నరేష్ యాదయ్య రాజు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. సోమవారం సమగ్ర శిక్షా ఉద్యోగుల 28వ రోజు సమ్మెదీక్షకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గత 18 సంవత్సరాల నుండి పాఠశాల విద్య మెరుగు కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు అహర్నిశలు కృషి చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం వీరి సమస్యలను పరిష్కరించడం లేదని సమ్మె చేస్తున్న ఉద్యోగుల వద్దకు నాటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తమ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని నాడు హామీ ఇచ్చారని అందులో భాగంగా వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. పాఠశాల సిబ్బంది సమ్మెలో ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. విద్యారంగ పరిరక్షణకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బాణోతు వినోద్, జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్, శ్రీను నాయక్, మధు, అరుణ్, సాగర్, గోపి, నవీన్, సయ్యద్, శ్రీను పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** అధికారంలో ఉన్నా లేకున్నా బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. విద్యుత్ ఘాతంతో మరణించిన మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రావుల వెంకటయ్య కుటుంబానికి సోమవారం ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి 2లక్షల బీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రైబసా అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, రావులు వెంకటేశ్వర్లు, వస్కుల కృష్ణయ్య, గుండాల రాజేష్, బాలు, రావుల వెంకన్న పాల్గొన్నారు.

## యువత అన్ని రంగాల్లో రాణించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నేటి యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు. సోమవారం ఎస్ఐ మండల పరిధిలోని దోనియాల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా దోనియాల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సురేష్, అమృతారెడ్డి, రాము, మురళి, దాసు, వినోద్, రమేష్, దోనియాల యూత్ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మకతతో ఆలోచించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** విద్యార్థులు పుస్తక పఠనంతో పాటు సృజనాత్మకతతో ఆలోచించాలని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు కోరారు. మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థి భూతరాజు సాయివర్షిత్ సేంద్రియ ఎరువులు అనే అంశంపై జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడంతో ఆ విద్యార్థిని మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెల జనార్ధన్‌రెడ్డి, గైడ్ ఉపాధ్యాయులు నరసింహ, శ్రీనివాసులు, భానుప్రకాష్, అంజయ్య, అనురాధ, జానునాయక్, అశోక్‌కుమార్, నీరజ, శివప్రసాద్‌రెడ్డి, బాలాజీ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రైవర్ యూనియన్ సంఘం బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో ట్రాక్టర్ యూనియన్ సంఘం (ఏఐటియుసి) సమావేశ, కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు మండల కేంద్రానికి చెందిన సముద్రం శీను తన గృహం సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. డ్రైవర్ల సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ఉప్పర మోని గిరి, దీప్లా నాయక్, కార్యదర్శి బోయిన వెంకటేష్, జనగాం లచ్చయ్య, నరసింహ, ప్రభాకర్, శేఖర్, లింగస్వామి, భాస్కర్, శ్రీశైలం పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇండ్ల సర్వే 99శాతం పూర్తి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 99శాతం పూర్తయిందని సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ అన్నారు. సోమవారం తన కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే 90 శాతం పూర్తి కాగా మిర్యాలగూడ రెవెన్యూ డివిజన్ పరిధిలో 99శాతం పూర్తయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో వంద శాతం సర్వే పూర్తవుతుందన్నారు. సర్వేను డైరెక్ట్ యాప్ ద్వారా ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. తహసీల్దార్ హరిబాబు ఉన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో పెయింటింగ్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుకుపల్లి వెంకన్న, ఉపాధ్యక్షులుగా చింతకింది గుర్రం శ్రీనివాస్, కోశాధికారిగా సయ్యద్ శాలిబాబాలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మాజీ అధ్యక్షులు గంపల శంకర్ నూతన కమిటీని సన్మానించి భాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.

## వేతనాలు ఇవ్వాలి

**ప్రజాపక్షం/చండూరు:** గత సంవత్సరం అక్టోబర్ 2023లో నూతనంగా ఉపాధ్యాయ వృత్తిలో నియమించబడిన ఉపాధ్యాయులకు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు చండూరు కాంప్లెక్స్ ద్వార నూతన ఉపాధ్యాయులకు వేతనాలు ఇవ్వడంలేదు.కనీసం బిల్లులు కూడా చేయడం లేదని వాపోతున్నారు. వేతనాలు ఇవ్వాలని కోరగా సంబందిత అధికారులు సరైన సమాధానం ఇవ్వకుండ నిర్లక్ష్యం గా వ్యవహరిస్తు బెదిస్తున్నారని ఆరోపించారు. ఇంక్రి మెంట్ల విషయంలో కూడా ఉపాధ్యాయులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని తక్షణమే సంబందిత పై అధి కారులు స్పందించి బిల్లులు వచ్చేటట్లు చూడాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది.ఈసమ్మెలో భాగంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆట పాట మాటతో దూం ధాం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని కానీ ప్రజా ప్రతినిధులు అధికారులు సమ్మె విరమించాలని ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరిస్తున్నారని ఇది ఎంత వరకు న్యాయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి,ఇటికాల రమేష్, వసంత, సుజాత, సింగం జానకి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాలు సద్వినియోగం




**ప్రజాపక్షం/చండూరు:** ఉచితంగా ఏర్పాటు చేసే కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ అన్నారు. సోమవారం చండూరులోని భవాని ఫంక్షన్‌హాల్లో జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చంద్రశేఖర్ ప్రారంభించారు. ఉచిత కంటివైద్య శిబిరంలో 250మందికి కంటి పరీక్షలు నిర్వహించి అందులో 35మందికి కంటి ఆపరేషన్ కోసం సూర్యాపేట లయన్స్ క్లబ్ హాస్పిటల్‌కు తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ్ , వాసవి మాత దేవాలయం చైర్మన్ తేలుకుంట్ల జానయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాస్, తాడిశెట్టి వెంకన్న, మండల అధ్యక్షుడు తడకమళ్ల శ్రీదర్, కోశాధికారి దాచేపల్లి సంపత్, పట్టణ కార్యదర్శి రాంబాబు పాల్గొన్నారు.

## రైతులను దగా చేస్తున్న ప్రభుత్వం






**ప్రజాపక్షం/ రామన్నపేట:** రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతులకు రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలు ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమేనన్నారు. రైతు లు పండించిన ధాన్యంకు రూ.500 బోనస్ అందిస్తామని చెప్పి కేవలం సన్న రకం ధాన్యానికే అందించిందన్నారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పి క్యాబినేట్‌లో ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. వానాకాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాతో సహాయ యాసంగికి కలిపి రూ.15వేలు రైతులకు అందించాలన్నారు.

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** రైతన్నకు మద్దతుగా నేడు యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించే నిరసన ర్యాలీ, రోడ్డుపై ధర్నా కార్యక్రమానికి మండలంలోని రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్య, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, ఆరే శ్రీదర్ గౌడ్, కాంటేకర్ పవన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భువనగిరి:** కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం భువనగిరిలో బిఆర్ఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. లేనియడల రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ భూములతో పాటు, ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమౌతున్న విషయంపై పోరాటం చేస్తున్న గ్రామస్థులకు న్యాయం జరగటం లేదని, తప్పుడు సరిహద్దులను నిర్ణయించిన రెవిన్యూ, దేవాదాయ శాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన నాయకులు సోమవారం నిర్వహించిన ప్రజాపాలనలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామంలోని వివిధ సర్వే నెంబర్‌లలో కొంత మంది వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ రియల్ ఎస్టేట్ వెంచర్లకు రహదారి కోసం భూములను ఆక్రమించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. సంభందిత రెవిన్యూ, దేవాదాయ అధికారులు నామమాత్రంగా ఒక వైపే సర్వే నిర్వహించి తప్పుడు హద్దులు నిర్ణయించి చేతులు దులుపుకున్నారని, అట్టి వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే భూములకు నాలుగు వైపుల సర్వే నిర్వహించి ఆలయ, ప్రభుత్వ భూములను కాపాడాలని వారు కోరారు. వినతి పత్రాన్ని సమర్పించిన వారిలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్, నాయకులు ఏర్పుల రాకేష్, ఏర్పుల దామోదర్ తదితరులున్నారు.



## గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఎండి రేయాన్ బంగారు పతకం, ఎన్ మధుశ్రీ రజిత పతకం, బి. అనన్య కాంస్య పతకం సాధించి తమ సత్తాను చాటారు. ఇట్టి విజేతలకు సోమవారం చండూరులో ఎస్ఐ ఎన్. వెంకన్న శాలువాలు కప్పి ,మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్,ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు , విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్స్ సత్య నారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, గణేష్ , కోచ్ రమేష్ పాల్గొన్నారు.

## వసతుల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/కోదాడరూరల్:** ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనే ప్రభుత్వం ధ్యేయమని ఎంఎల్ఏ ఉత్తమ్ పద్మావతి అన్నారు. సోమవారం కోదాడ మండలంలోని దొరకుంట, నెమలిపురి కాలనిలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, తూమాటి వరప్రసాదరెడ్డి, పాలకి సురేష్, ఒగ్గు నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను సరిగ్గా పాటించకపోవడంతోనే తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థి దశ చాలా కిలకమని ఆ దశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జివి విద్యాసాగర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చాంప్లా, పిఈటి రేహమతుల్లా, హెల్త్ సూపర్‌వైజర్లు జానీపాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లి :** గుడిపల్లి మండలం లోని కోదండాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోషిరెడ్డి కృష్ణారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా రవీంద్ర కుమార్ సాధారంగా పార్టీ కండువా కప్పి ఆహ్వానిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యెలుగురి వల్లపురెడ్డి, మాజీ వైస్ ఎంపిపి అర్వపల్లి నర్సింహా, మాజీ మార్కెట్ డైరెక్టర్‌లు యర్ర యాదగిరి,వడ్త్యా బాలు,వంగాల కృష్ణారెడ్డి,రాయణబోయిన శ్రీను,కడారి వెంకటయ్య, రామావత్ దామోదర్,మారాపాక ప్రదీప్,కళాచారీ వసంత్ పాల్గొన్నారు.

